**ఈ-జీ ట్రావెల్**




# ఎయిర్‌పోర్టులో తోడుగా!


విమాన ప్రయాణమంటే ఎంతో కొంత టెన్షన్ ఉంటుంది. తరచూ ప్రయాణించేవాళ్ల సంగతి పక్కనపెడితే, అప్పుడప్పుడు ఫ్లయిట్ ఎక్కేవారికి కాస్త కష్టమే. ఓ విచిత్రమైన వాతావరణంలోకి అడుగుపెడుతున్న అనుభూతి కలుగుతుంది. చెక్ ఇన్, లగేజీ చెకింగ్... ఇలా బోలెడన్ని వ్యవహారాలు ఉండనే ఉంటాయి. ఇక ఎయిర్‌పోర్ట్ ఎంత సౌకర్యవంతంగా ఉన్నా గంటల తరబడి కూర్చునే ఓపిక ఎవరికీ ఉండదు. ఒక వేళ ఫ్లయిట్ లేట్ అయితే, కాలక్షేపం ఉండదు. అందుకే 'ఫ్లియో' యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి. మీరు వెళ్లబోతున్న ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన అన్ని వివరాలు మీ చేతిలో ఉన్నట్టే. సాధారణంగా బస్ స్టాండ్స్, రైల్వేస్టేషన్, ఎయిర్‌పోర్ట్, షాపింగ్ మాల్స్... ఇలా ఎక్కడైనా వైఫై కనెక్ట్ చేసుకోవాలంటే సైన్ ఇన్ తప్పనిసరి. మన వివరాలు పూర్తి చేయాల్సిందే. కానీ ఫ్లియో యాప్ ఉంటే, ఈ ప్రయాస ఉండదు. మీరు ఎయిర్‌పోర్ట్‌లోకి ఎంట్రీ ఇవ్వగానే, వైఫై ఆటోమేటిక్‌గా సైన్ ఇన్ అయిపోతుంది. ఇక షాపింగ్‌లో ధరల్లో డిస్కౌంట్ ఇస్తుంది. మీరు ఎక్కబోయే విమానం ఎప్పుడు వస్తుంది? త్వరగా వస్తుందా? లేదా లేట్ అవుతుందా? ఇలాంటి సమాచారం స్క్రీన్‌మీద ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూనే ఉంటుంది. ఇక ఎయిర్‌పోర్టులో లాంజ్‌లు, వాటికి సంబంధించిన ఆఫర్లు కూడా ప్రత్యక్షమవుతాయి.

**ట్రై చేయండి**




ఆంధ్రజ్యోతి
నవ్య
8
గురువారం 21 జూన్ 20

# యాత్ర



## ఇలా వెళ్దాం!

ఏదైనా కొత్త చోటు చూసి రావాలని ఉంటుంది. తీరిక కూడా దొరుకుతుంది. కానీ ఇం
ఉండదు. ఫ్రెండ్స్ బిజీ బిజీ. మరి ఆ కోరికను వాయిదా వేసుకోవాల్సిందేనా? అక్కర్లేదంట
యాత్రికుల కోసమే ప్రత్యేకంగా ప్యాకేజీలు అందిస్తున్న టూర్ ఆపరేటర్లు, క్లబ్‌ల నిర్వాహ
ఆలోచనలూ, అభిరుచులూ ఉన్న మహిళలతో కలిసి ప్రయాణం చెయ్యొచ్చు. 'ఎవరేం
అనే సంకోచం లేకుండా మీ భావాలను చక్కగా వ్యక్తం చెయ్యొచ్చు. ఎలాంటి పరిమిత
కుండా మీ టూర్‌ను ఆస్వాదించవచ్చు. వీటి వ్యవస్థాపకులు ప్రధానంగా మహిళలే కావ
అలాంటి కొన్ని క్లబ్‌లు, టూర్ ఆపరేటర్ల గురించి...



### ఎఫ్5 ఎస్కేప్స్

బెంగళూరు కేంద్రంగా నడుస్తున్న
ఐటి, మీడియా రంగాల అనుభవం
కర్ ఏర్పాటు చేశారు. సహ వ్యవస్

# నిజంగానే ఓ పవర్‌హౌస్!

ట్రెక్కింగ్, క్యాంపింగ్... ఇలా అడ్వెంచరస్ టూర్లంటే ఇష్టపడేవాళ్లు చాలా మంది ఉంటారు. ఎక్కడో మారుమూల ప్రాంతానికి వెళ్లచ్చు. అక్కడ కనీసం కరెంట్ కూడా ఉండని పరిస్థితి ఉండచ్చు. మనకు ప్రపంచంతో కమ్యూనికేషన్ ఉండాలంటే మన గ్యాడ్జెట్స్ స్విచ్ఛాన్‌లో ఉండాల్సిందే. అది ల్యాప్‌టాప్, కారు బ్యాటరీ, స్మార్ట్‌ఫోన్... ఇలా ఏదైనా కావచ్చు. ఇక, ఎక్కడో అడవుల్లోకి వెళ్లినప్పుడు చీకట్లో కచ్చితంగా టార్చ్‌లైట్లు కావాల్సిందే. మన గ్యాడ్జెట్స్ చార్జ్ చేసుకోవడానికి, టార్చ్‌లా పనిచేయడానికి ఒకటే పరికరం ఉంటే ఎంత బాగుంటుందో కదా! ఆ ఆలోచన నుంచి పుట్టిందే 'లుమిన్‌ఎయిడ్ సోలార్ ఇన్‌ఫ్లేటబుల్ లాంతరన్ అండ్ ఫోన్ చార్జర్'. దీనిలో ప్రత్యేకత ఏంటంటే, ఇది లాంతరులా వెలుగు చూపిస్తుంది. గ్యాడ్జెట్స్‌ను చార్జ్ చేసుకోవడానికి ఓ పవర్ హౌస్‌లా పనిచేస్తుంది. దీనికి సూర్యరశ్మి అవసరం ఉంటుంది కాబట్టి, మీ బ్యాగ్‌ప్యాక్ మీద ఫిట్ చేసుకుని వెళిపోవచ్చు. అప్పుడు చార్జ్ అవుతూ ఉంటుంది. ఇది వాటర్ ప్రూఫ్ డస్ట్‌ప్రూఫ్ కూడా. ఎలాంటి వాతావరణాన్నైనా తట్టుకొనే విధంగా దీన్ని రూపొందించారు. ఆన్‌లైన్‌లో ధర సుమారు రూ.4,800.

## ట్రిప్ టిప్స్




# ఇలా రెడీ అవ్వండి!

టూర్ సాఫీగా, సుఖంగా సాగిపోతేనే ఆ ఆనందం నాలుగు కాలాలు నిలిచి ఉంటుంది. మధ్యలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ముందుగా ప్లాన్ చేసుకుంటే చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినా అధిగమించవచ్చు. దానికోసం ఈ చిట్కాలు...

- ప్రయాణంలో కొన్నిసార్లు అనుకోని ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటప్పుడు కలత చెందకండి. మనం ఎంత ప్లాన్ చేసుకున్నా కొన్ని విషయాలు మన చేతుల్లో ఉండవనే విషయాన్ని అర్థం చేసుకోండి. ప్రయాణాలు చేసేవాళ్లకి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఓపిక. అనుకోకుండా ఎదురయ్యే ఇబ్బందులను చూసి ఆందోళన చెందకండి.
- టూర్‌కు బయల్దేరటానికి వారం ముందుగానే అవసరమైన వస్తువుల జాబితాను తయారుచేసుకోండి. ముఖ్యంగా అవసరమైన వస్తువులు ఏవైనా గుర్తుకు రాగానే కాగితం మీద రాసిపెట్టుకోండి.
- ఎలక్ట్రానిక్స్, మందులు, టూత్ బ్రష్, అదనంగా ఒక జత లోదుస్తులను ప్యాక్ చేసుకోండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. సమయం ఆదా అవుతుంది.
- కెమెరా బ్యాటరీలను మూడు జతలు అదనంగా తీసుకువెళ్లండి. దీనివల్ల మధ్యలో బ్యాటరీలు డెడ్ అయినా ఇబ్బంది పడకుండా ఫోటోలు తీసుకోవచ్చు.
- పాస్‌పోర్ట్, విమానం టిక్కెట్లలాంటి ముఖ్యమైన కాగి



## వావ్ క్లబ్

పూర్తిగా మహిళల కోసమే టూర్స్ నిర్వహణకు మన దేశంలో 'వావ్' (ఉమెన్ ఆన్ వాండరలస్ట్) మార్గదర్శి అని చెప్పవచ్చు. చాలా పేరున్న క్లబ్ ఇది. దీని వ్యవస్థాపకురాలు సుమిత్రా సేనాపతి. అంతర్జాతీయంగా పేరున్న ట్రావెల్ రైటర్. 2005లో ఏర్పాటైన ఈ క్లబ్ ఇప్పుడు ఏడాదికి డెబ్బైకి పైగా ట్రిప్స్ నిర్వహిస్తోంది. మన దేశంతో పాటు విదేశాల్లో కూడా 'వావ్' టూర్ ప్యాకేజీలు అందిస్తోంది. వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా కూడా టూర్స్ ఎంచుకోవచ్చు. పెద్దగా తీరిక లేని మహిళలకోసం తక్కువ కాల వ్యవధి టూర్స్ కూడా ఉంటాయి. "నేను దేశ దిమ్మరిలా పర్యటించాను. చివరికి నా శక్తినీ, ఆసక్తినీ కలిపి ఒక క్లబ్ ఏర్పాటు చెయ్యాలనిపించింది. పర్యటన అనేది నిజానికి ఒక ఇంద్రజాలం, ఇది స్నేహానికీ ఆత్మల అనుసంధానానికీ సంబంధించింది. అలాంటి అనుభవాన్నీ, థ్రిల్‌నూ మిగిలిన మహిళలకు అందివ్వడమే క్లబ్ ఏర్పాటు వెనుక ప్రధానమైన ఉద్దేశం" అని అంటారు సుమిత్ర. ఈ క్లబ్‌కు ఢిల్లీ, ముంబయ్, బెంగళూర్‌లలో శాఖలున్నాయి. అనేక విదేశీ టూర్స్ కూడా విజయవంతంగా నిర్వహించిన ప్రతిష్ఠ 'వావ్'కు ఉంది.

మెంట్ రంగంలో పనిచేసిన ఆకాంక్ష
వివిధ రంగాల్లో నిష్ణాతులైన మరికొం
ఈ సంస్థను విజయవంతంగా నడి
కిందట ఏర్పాటైన 'ఎఫ్‌ఫైవ్ ఎస్కేప్



కూడా అందిస్తోంది. ప్రధానంగా దేశీ
సంస్థ ఎక్కువగా నిర్వహిస్తోంది.
ఫ్రెండ్లీ రిసార్టుల్లో బస, స్థానిక సం
చెయ్యడం లాంటివి దీని ప్రత్యేకత
సౌకర్యంగా ఉందనే భావనను మ
బయటి ప్రపంచాన్ని చూసేలా ప్ర
వెనక ఉద్దేశం. కొత్తవారితో కలిసి ప్ర
వారి ఆలోచనా పరిధి విస్తృతం అవు
పేర్కొంటున్నారు. కొత్త ప్రదేశాలకు
రణం పట్ల ఎలా బాధ్యతగా ఉండాల
న్నామని ఆమె చెబుతున్నారు.

**ఆధ్యాత్మిక వైభవానికీ, కళా వైభవానికీ నెలవు తమిళనాడు రాష్ట్రంలోని చిదంబరం. ఇది పంచభూత లింగ క్షేత్రాల్లో ఒకటి. ఆకాశ లింగ రూపంలో పరమ శివుడు ఇక్కడ కొలువయ్యాడు. అంతేకాదు నటరాజుగా కూడా భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. తన చిదంబర యాత్రా విశేషాలను హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ మల్లాది కృష్ణానంద్ 'నవ్య'తో పంచుకుంటున్నారు.**

చిదంబరం నటరాజస్వామి ఆలయం ఆధ్యాత్మిక సంపదకు ఆలవాలం. శివభక్తులకు ఇది పరమ పుణ్య క్షేత్రం. దీన్ని 'తిల్లయ్ చిదంబరం' అని కూడా పిలుస్తారు. 'తిల్లయ్' అనే వృక్షాలు ఒకప్పుడు ఈ ప్రాంతంలో విస్తారంగా వుండేవనీ, అందుకే ఆ పేరు వచ్చిందనీ స్థానికుల కథనం. నేడు ఈ క్షేత్ర ప్రాంగణంలో తిల్లయ్ వృక్షాలు లేవు. కానీ, ఇక్కడకు సుమారు 10 కి.మీ. దూరంలో వున్న పిచ్చవరం నీటి సరస్సులో లెక్కకు మిక్కిలిగా ఆ చెట్లు కనిపిస్తాయి. చిదంబరం స్వయంభు క్షేత్రం. పంచభూత క్షేత్రాలలో ప్రధానమైనది. ఇది ఆకాశ లింగం కొలువైన ప్రదేశం. 'చిదంబరం' అంటే చిత్ + అంబరం. 'చిత్' అంటే జ్ఞానం, 'అంబర'మంటే అనంతమైన ఆకాశం. చిదంబర క్షేత్ర ప్రాంగణం జ్ఞానాకాశ ప్రదేశమని పురాణాలు కీర్తిస్తున్నాయి.

### నటరాజ వైభవం

ఈ ఆలయంలోని మూలవిరాట్టు నటరాజ మూర్తి. నటరాజస్వామి దక్షిణాభిముఖుడై ఆనంద తాండవం చేస్తున్న అద్భుత దృశ్యం ఇక్కడ సాక్షాత్కరిస్తుంది. పరమేశ్వరుడు పరమానంద స్వరూపుడనీ, నాట్యం పరమానందానికి ఒక

న్నాయి. ఆలయంలోని శిల్పాలు, చిత్రాల
కళా వైభవానికీ, విశిష్టతకూ ప్రతీక
ఖ్యాతిని పొందాయి. ఆ కళా రమణీయ
చడం కష్టం. చిదంబర ఆలయానికి నా
గోపురాలున్నాయి. ఒక్కొక్క గోపురం ఏ
అడుగుల ఎత్తులో దర్శనమిస్తుంది. గో
రాగి కలశాలతో కళకళలాడుతూ ఉంటు
వాకిళ్లు 40 అడుగుల ఎత్తున... ఎంతో
నాలుగు రాజ గోపురాలనూ కలుపుతూ
రాతి ప్రాకారం నిర్మించారు. ఈ ప్రాచీన
బంగారు రేకులతో కప్పబడివుంటుంది.

### చిదంబర రహస్యం

చిదంబరం తెలుగువారందరికీ తెలు
'చిదంబర రహస్యం'! నటరాజ స్వామి
పున వున్న గోడలో ఒక విశిష్ట యం
పెద్దలు చెబుతారు. ఇది యంత్రమే
చక్రమో నేటికీ స్పష్టంగా తెలియద
దట్టంగా చందనం అద్ది వుంటుంది. బం
రణ వుంది. ఈ ప్రదేశంలోకి అన్యులెవ



తాల జిరాక్స్ కాపీలను విడిగా ఉంచుకోండి. ఒరిజినల్స్ పోయినా సమస్య లేకుండా ప్రయాణం చేయవచ్చు.

- బీచ్ టూర్‌కు వెళుతున్నట్టయితే ఒక స్విమ్‌సూట్‌ను బ్యాగ్‌లో సర్దుకోండి.
- ముందుగానే వెళ్లాల్సిన దారి, ప్రయాణ ఛార్జీల గురించి తెలుసుకోవాలి. ప్లాన్ చేసుకోవటం సులభమవుతుంది.
- మీరు టూర్‌కు వెళ్లే ప్రాంతంలోని స్థానిక భాషలో 'ప్లీజ్', 'థాంక్యూ', 'ఐయాం సారీ' లాంటి మాటలు నేర్చుకోండి. మీతో వాళ్లకు పరిచయం లేకపోయినా వాళ్ల భాషలో పలకరిస్తే సంతోషపడతారు. అవసరం వస్తే ఆదుకుంటారు.

నటరాజ నాట్యంలోని అంతరార్థమనీ అర్చక స్వాములు చెబుతారు. నటరాజ స్వామి ప్రక్కనే శివకామ సుందరి అమ్మవారి విగ్రహం ఉంటుంది. ఆలయానికి తూర్పు దిశలో గోవిందరాజ స్వామి ఆలయం ఉంది. శివ కేశ వులకు పూజలు ఒకే చోట నిర్వహించడం అరుదైన విషయం.

## అణువణువునా కళావైభవం

12, 13 శతాబ్దాలలో తమిళనాడును పాలించిన చోళ, పాండ్య చక్రవర్తులు గొప్ప శివ భక్తులు. తమిళనాట వారు అనేక శివాలయాలు నిర్మించారు. వీరి కాలంలోనే చిదంబర ఆలయ నిర్మాణం జరిగినట్లు శిలాశాసనాలు తెలియజేస్తు



Advertisement


Suggested Clipped Articles



దిక్సూచి


హైదరాబాద్ • గురువారం 21 జూన్ 2018

హోదా, గుర్తింపు తెచ్చే



హైదరాబాద్ జాబిలి మహలఖా బాయి చందా

(http://epaper.andhrajyothy.com/c/29685373)



సందర్భం

చిచ్చుతో చలికాచుకోవద్దు!

కె. శ్రీనివాస్



ఆంధ్రజ్యోతి

నవ్య

యోగ క్షేమం..

(http://epaper.andhrajyothy.com/c/29685354)

Browse More Clips